**Special Stories**

## సర్వజిత్ సిలికానాంధ్ర..!

Page: 5




అనంతరం సిలికానాంధ్ర చేసిన అపూర్వ ప్రయోగం 'గజల్ గాంధర్వం' శ్రోతలను ఉర్రూతలూగించింది. ప్రఖ్యాత తెలుగు గజల్ కవులు సి.నా.రె, రెంటాల రాసిన గజళ్ళు ఐదు, సిలికానాంధ్ర కార్యదర్శి తల్లాప్రగడ రావు రాసిన గజళ్ళు నాలుగు, పొట్టి యామిని, తల్లాప్రగడ రావు, నారాయణ చంద్రశేఖర్, శ్యామల దశిక, పద్మిని గజళ్ళు ఆలాపించగా, నెల్లూర్ హైమానంద్ తబలపై, భమిడిపాటి శ్రీనివాస్ హార్మోనియంపై వాద్య సహకారం అందించారు. కూచిబొట్ల ఆనంద్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ప్రతి పాటకు సరి అయిన నేపథ్యాన్ని వివరించారు. సంప్రదాయ ఉర్దూ గజళ్ళకు దీటుగా సాగిన గానం ప్రేక్షకులను ఆనందంతో చిందులేయించింది. పారవశ్యంతో భావాలను పలికించడంతో వేదికపైకి వచ్చి మరీ గాయనీగాయకులను అభినందించడం విశేషం.

మరో ముఖ్య విశేషం, హరి సరోజ సారథ్యంలో కూచిభొట్ల రవీంద్ర, చివుకుల రవి సహకారంతో సిలికానాంధ్ర నల భీములు, అన్నపూర్ణలు షడ్రసోపేతమైన భోజనం స్వయంగా వండటం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ మధురానుభూతులను మిగిల్చింది. ఉత్సవమంటే ఏమిటో తెలియజెపుతూ, ఆత్మీయత, అభిమానాలు పంచుతూ కార్యకర్తలు ఆదరణ చూపటాన్ని పలువురు కొనియాడారు. అనేక మంది చిన్నారులు కార్యక్రమం సాంతమూ ఆసక్తిగా చూసి తమ సంస్కృతి తెలుసుకోవాలన్న తపన వెలిబుచ్చడం అభినందనీయం. కార్యక్రమం అంతా తమ తల్లిదండ్రులను సంప్రదాయాల గూర్చి అడిగి తెలుసుకోవడం ఒక విశేషం.

Pages: -1- -2- -3- -4- 5